# దిగులుతో దీపావళి

"శ్రీ లింగిశెట్టి చిరంజీవి"

"పోస్టు ... ప్లీజ్ .... పోస్టు"

"ఒసేవ్ .... శ్యామలా ! ... ఉత్తరమేవ్ ! "

"మాట వినగానే. తినేతిండి అల్లానేవదలి వెంటనే వచ్చింది శ్యామల.

"ఏదిరా చిన్నీ.... వుత్తరం?"– ఆ మాటతోనే తను కూడా తరుముకు వచ్చింది. ఏదో అనుకోకుండానే అపరిమితానందం ఒక్కసారి ప్రజ్వరిల్లింది.

"కాకి ఎత్తుక పోయిందిలే ... పో! ... అంటూ వుత్తరము లాక్కు పోయింది నిర్మల"

"ఉత్తరం కోసం వుప్పొంగిన ఆనందం ఉక్రోషంగా మారి "ఆ! వేళాకోళం" అంటూ నిర్మలను చంచి పళ్ళెం వద్దకు వెళ్ళేసరికి ! తనుపెంచుతున్న కుక్కపిల్ల అన్నం తింటూవుంది. ఆగలేదు చేసేదిలేకతన గదిలోకివెళ్ళింది. అంతలోనే అక్కకొట్టిందీ.... అని అమ్మతో ఫిర్యాదుకు వెళ్ళింది చిన్ని నిర్మల.

"అమ్మా ! అక్కకొట్టిందిచూడవే ! బావరానని వ్రాశాడని నన్నుకొట్టిందే...." పరుగెత్తింది అమ్మ దగ్గరకు.

"దీన్నెందుకుకొట్టావేతల్లీ!" అంటూ, "వూరుకోనాన్నా మీ బావ వచ్చిన తరువాత చెప్పుదుగాని ఏడవకు" అని సముదాయించింది.

"ఇవ్వాళ మాబావ వస్తాడుగా మెత్తగా దెబ్బలు కొట్టిస్తాగా" అంటూ గంతులేస్తుంది నిర్మల. అమ్మ ముసిముసిగా నవ్వు కుంటూంది.

"ప్రక్కింటి విమలమ్మ వదినగారి అల్లుడు వచ్చాడటగా ! అతగాణ్ణి యీ బాబు ఎప్పుడు బయలు దేరుతాడని అడిగాను. నాకు తెలియదన్నాడు యీ బస్తీదొర."

'వదినగారిచంటి నిన్ను రమ్మంది.' అన్నది అమ్మ– నేను వెళ్ళనేఅంటూ గిర్రున వెనక్కు తిరిగింది శ్యామల.

తన కూతురు అవస్థ అర్థంకాలేదు మాణిక్యమ్మకు.

"తెల్లవారు ఝూము మెయిలులోనైనా రావచ్చమ్మా. అంటూ తనూ ఒకమూల కుర్చీలో చతికిలపడింది.

నెలరోజులక్రితం అతగాడు వ్రాసిన కార్డు శ్యామల దృష్టిలో పడింది దగ్గర మంచంకోడు మీద.

"నేను తప్పక పండుగకువస్తాను. ఆఫీసు పని హడావిడివలన రెండురోజులుమాత్రమే సెలవుపెట్టి రాగలను"

యీ అక్షరాలు మళ్ళీ మళ్ళీ చదివి ఆ ఆఫీసు అధికారుల్ని మనస్సులో పదేపదే తిట్టుకుంది. తన వ్రాతని బట్టి చూస్తే తెల్లవారుఝూము తప్పక రావచ్చు.

మరునాటి ఉదయం నిర్మల ఏదో ఆట లాడుతూ వస్తాడేమాబావ అంటూ గంతుతూ వుంది.

అంతలో మెయిలు వెళ్ళినట్లుగా వుంది శ్యామలా అంటూ పంపువద్దకు వెళ్ళింది మాణిక్యమ్మ.

ఏమిటే అమ్మా రైలు ఈ రోజు రాలేదు. పండుగ సెలవే అంది నిర్మల. దానితోఅందరు పక్కున నవ్వారు.

"తొలిపండుగనాడు విశేషంగా అల్లుణ్ణి మనయింట్లో చూచే భాగ్యం యీ తఫా లేనట్లుందమ్మా" అన్న మాట వినేసరికి శ్యామల హృదయం మరీ నీరైంది.

"ఓహో బావా ఎప్పుడొచ్చావ్ ! నాకేమి తెచ్చావు" అంటూ అప్పుడే బడినుంచి వచ్చిన బాబు గదిలోకి వెళ్తూ ఎదురయిన అమ్మనుచూచి "అమ్మా ! పడుకుందిఅక్కటే బావ అను కున్నా ! అమ్మా ! బావొచ్చాడే? ఎక్కడకు వెళ్ళాడే?" అన్నాడు.

ఉద్యోగం చేసే అల్లుళ్ళతో యింతేనమ్మా అంటూ ప్రక్కింటి సీతమ్మ తన యింట్లోకి వెళ్ళింది.

ఆమాటకు మరీదిగులు విపరీతమయింది శ్యామలకు.

"అమ్మాయి ప్రొద్దు పోతూందే ప్రమిదలు నీళ్ళలో వేయి" అంటూ శ్యామలనునిద్రలేపింది మాణిక్యమ్మగారు.

యిక సాయంకాలము, చీకటిపడింది. నిర్మలా, బాబు అంతా మందులు కాలుస్తున్నారు. యింటా బయటా దీపాలు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. శ్యామల హృదయంలోమాత్రం చీకటి.

ప్రక్కింటి సీతమ్మ యింట్లో పాట వినిపిస్తూవుంది.

"నమ్మరాదే చెలీ.... మగవారినిలా నమ్మరాదే చెలీ"

మనస్సులో వారు బొంగలని, నమ్మక ద్రోహులని, ఆశలు నిరాశలుచేస్తారని, ఎన్నో వుద్దేశ్యాలు రేకెత్తినవి

బయట చూడలేక వూరికేవుండలేక మనోమందిరము లోని అంధకారము తలచుకొని అవస్థపడసాగింది.

"అమ్మోయ్ బావే ... బావొస్తున్నాదే అంటూ యింటి వైపువచ్చే వంపెద్దుబండినిచూస్తూ గంతులేస్తుంది నిర్మల.

తీరా వెళ్ళి చూచేసరికి ఆవీధి చివర సుందరమ్మగారి ఆయిదవ అల్లుడు ముకుంద జబ్బులోకూడా వచ్చాడు.

యిదంతా చూచేసరికి శ్యామలకు విపరీతంగా మనస్సు లోని అంధకారం ఎక్కువై. నోరంతా చేదని పించింది.

చక్కగా పన్నీరుతో సరదాగా ముచ్చటగా గడప వలసినరోజు తలనొప్పి మందులతో గడుపవలసి వచ్చింది

"అమ్మా వాళ్ళసరోజకు, వాళ్ళబావ నెక్లెస్ తెచ్చాడే నాకేదీలేదే" అంటూ మరలావెళ్ళింది నిర్మల.

"అమ్మా సరోజ వాళ్ళఅక్కయ్య బావతో సినిమాకు వెళ్తుందే" అంటూ వాళ్ళకేసిచూస్తూ నుంచుంది. నిర్మల.

ఇక మాణిక్యమ్మగారు అదొకయిదిగా అయిపోయింది యింటిఅల్లుణ్ణి చూదామనివచ్చిన అమ్మలక్కతో సమాధానం చెప్పడంతోనే సరిపోయింది మాణిక్యమ్మకు.

మరునాడు మధ్యాహ్నం "పోస్టు" అనేసరికి నిర్మల వెళ్ళి అందుకుంది కార్డు.

"ఆఫీసులో అవసరములైనపనులవల్లరాలేకపోయాను. యీ ఒక్కవాక్యం చూచేసరికి శ్యామలకుమతి పోయింది.

"అల్లుడు దగ్గరనుంచా ! అమ్మాయి కార్డు !–" అంది ప్రక్కింటి సీతమ్మ.

అవునమ్మా ! యింతకీ నాఅల్లుడు క్రొత్తసంవత్సరం తొలిపండుగకు రాలేక పోవటం నాకేమంత సందర్భంగా లేదమ్మా అంటూ ఒక్క నిట్టూర్పు విడిచింది.

"అయ్యో ! యీ ఆఫీసులన్నీ యింతేనమ్మా : తల్లీ ! నా తొలిరోజుల్లో ఓనాడు అర్ధరాత్రి ఆఫీసు జవానువచ్చి అయ్యగారు పిలుస్తున్నారు అంటే మావారు వెళ్ళారు," అంటూ చనిపోయిన తనభర్తగార్ని వర్ణిస్తుంది ప్రక్కింటి సీతమ్మ. వీళ్ళందరి మాటలూ శ్యామలకి ఉత్సాహం కలిగించలేదు అలాగే గడచింది "దిగులుతో దీపావళి" ★

శరీర సౌందర్యముపై ప్రసంగము

మీ శరీరచ్ఛాయను యౌవనవంతముగాను, ఆరోగ్యవంతముగాను ఉంచుటకు వ్యాయామము, పరిశుభ్రమైనగాలి ముఖ్యావసరములు.

కాని మీ చర్మమును పైగా జాగ్రత్తపరచుకొనుట అవసరము

మైసూరు సేండల్ సబ్బు

ప్రశస్తమైన సరకులతో తయారుకాబడినది.
చర్మమును శుభ్రపరచి, శరీరమునకు కాంతిని ఇచ్చును.

నేడే వాడి చూడండి

మైసూర్ సేండల్ సబ్బు

శరీర సౌందర్యమునకు ముఖ్యావసరము

ఎన్నికగన్న అన్ని షాపులలోనూ లభించును

గవర్నమెంటు సోపు ఫేక్టరి

బెంగుళూరు